RNI NO.TELTEL/2023/90455

TV4 తెలుగు
రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 106 శనివారం ఫిబ్రవరి 8 2025, పేజీలు - 4 వేల:2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# ప్లాట్లు రిజిస్ట్రేషన్ కాకుండా కొర్రీలు....!

**- గతంలో కొలుగోలు చేసిన ప్లాట్లు కూడా రిజిస్ట్రేషన్ చేయని వైనం..**
**- సిద్దిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న తంతు**






సిద్ది పేట//మనప్రజాప్రతినిధి: తెలుగు దినపత్రిక:రాష్ట్ర ప్రభుత్వానికి నెల నెల ఆదాయాన్ని సమకూర్చే రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రజలు తమ అవసరాల కోసం ప్లాట్లను అమ్మడం, కొనుగోలు చేయడం ఈ కార్యాలయాల్లో నిత్యం జరుగుతూ ఉంటుంది. కానీ సిద్ది పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మాత్రం ఇందుకు భిన్నంగా సబ్ రిజిస్టార్ అధికారులు వ్యవహరించడం జరుగుతుందని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేరుగా ఎవరైనా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకు వెళ్లి తమ ప్లాట్లను అమ్ముకోవాలని చూస్తే మాత్రం, రిజిస్ట్రేషన్ సిబ్బంది కొర్రీలు పెడుతూ రిజిస్ట్రేషన్ చేయకుండా, కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆరోపించారు. గతంలో కొనుగోలు చేసిన ప్లాట్లను మళ్లీ ఇప్పుడు తమ అవసరాలకు విక్రయించాలని చూస్తే మాత్రం డాక్యుమెంట్లో చిన్న చిన్న లోపాలను ఆసరాగా చేసుకొని కోర్రీలు పెడుతూ సక్రమంగా రిజిస్ట్రేషన్లు జరగకుండా వ్యవహరిస్తుండంతో,గత నెలలో కొంతమంది డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ అధికారిణి తీరుతో విసుకుచెంది, పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు కొందరు డాక్యుమెంట్ రైటర్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కొంతమంది సిబ్బంది చేతి తడుపుతే గాని ప్లాట్ రిజిస్ట్రేషన్ అయ్యే పరిస్థితి లేదని, లేకుంటే ఏదో ఓ తిరకాసు పెట్టి అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఇదే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఓ అధికారి పైసా వసూలుకు, అక్రమాలకు పాలుపడుతే, సస్పెండ్ అయిన ఉదంతాలు ఉన్నాయి. అంతేకాకుండా గతంలో సిద్దిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు రైడ్ చేయడం జరిగినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కార్యాలయాలు ప్రజలు తమ అవసరాల కోసం ప్లాట్లను అమ్మడం, కొనుగోలు చేయడం ఈ కార్యాలయాల్లో నిత్యం జరుగుతూ ఉంటుంది. కానీ సిద్దిపేట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మాత్రం ఇందుకు భిన్నంగా సబ్ రిజిస్ట్రేషన్ అధికారులు వ్యవహరించడం జరుగుతుందని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేరుగా ఎవరైనా రిజిస్ట్రేషన్ కార్యాలయం వెళ్లి తమ ప్లాట్లను అమ్ముకోవాలని చూస్తే మాత్రం, రిజిస్ట్రేషన్ సిబ్బంది కొర్రీలు పెడుతూ రిజిస్ట్రేషన్ చేయకుండా, కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆరోపించారు. గతంలో కొనుగోలు చేసిన ప్లాట్లను మళ్లీ ఇప్పుడు తమ అవసరాలకు విక్రయించాలని చూస్తే మాత్రం డాక్యుమెంట్లో చిన్న చిన్న లోపాలను ఆసరాగా చేసుకొని కొర్రీలు పెడుతూ సక్రమంగా రిజిస్ట్రేషన్లు జరగకుండా వ్యవహరిస్తుండంతో, గత నెలలో కొంతమంది డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ అధికారిణి తీరుతో విసుకుచెంది, పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు కొందరు డాక్యుమెంట్ రైటర్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కొంతమంది సిబ్బంది చేతి తడుపుతే గాని ప్లాట్ రిజిస్ట్రేషన్ అయ్యే పరిస్థితి లేదని, లేకుంటే ఏదో ఓ తిరకాసు పెట్టి అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. గతంలో ఇదే సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఓ అధికారి పైసా వసూలుకు, అక్రమాలకు పాలుపడుతే, సస్పెండ్ అయిన ఉదంతాలు ఉన్నాయి. అంతేకాకుండా గతంలో సిద్దిపేట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు రైడ్ చేయడం జరిగినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై పై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక 2 ఎపిసోడ్ లో వేచి చూడండి)





# రాష్ట్రంలో ఎన్నో ఏసీబీ దాడులు అయినా

# మారని సూర్యాపేట రవాణా శాఖ అధికారులు...?

-ప్రజాస్వామ్యంలో ఎంతో పటిష్టమైన రవాణా శాఖని వారి పరసంటెజిల కోసం అంగట్లో అమ్ముతున్న సూర్యాపేట రవాణా శాఖ అధికారులు...?

-సూర్యాపేట రవాణా శాఖ కార్యాలయంలో ఎజెంట్ల దే హావ...?

-ఎజెంట్లు అంటే అక్కడ అధికారులకి మహా ప్రీతి...?

-ఎజెంట్లు ఎంత చెపుతే అంత నడవాల్సిందే నేరుగా ఆన్లైన్ చేసుకొని వెళ్తే పనులు కాకపోగా కొయ్యోమొర్రో అంటూ ఎజెంట్ల దెగ్గరికి పరిగెత్తించే అంతటి నీతి మంతులు ఆ కార్యాలయంలో అధికారులు ...?

-ఏసీబీ దాడులు అన్ని చోట్ల జరుగుతున్నాయి సూర్యాపేట జిల్లా రవాణాశాఖలో కార్యాలయంలో కూడా ద్రుష్టిసారించాలి అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు...?




స్టేట్ బ్యూరో ప్రత్యేక కధనం 2 (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక): తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఏసీబీ దాడులు అయినా మారని సూర్యాపేట రవాణా శాఖ అధికారులు. ప్రజాస్వామ్యంలో ఎంతో పటిష్టమైన రవాణా శాఖని వారి పరసంటెజిల కోసం అంగట్లో అమ్ముతున్న సూర్యాపేట రవాణా శాఖ అధికారులు. సూర్యాపేట రవాణా శాఖ కార్యాలయంలో ఎజెంట్ల దే హావ.ఎజెంట్లు అంటే అక్కడ అధికారులకి మహా ప్రీతి.ఎజెంట్లు ఎంత చెపుతే అంత నడవాల్సిందే నేరుగా ఆన్లైన్ చేసుకొని వెళ్తే పనులు కాకపోగా కొయ్యోమొర్రో అంటూ ఎజెంట్ల దెగ్గరికి పరిగెత్తించే అంతటి నీతి మంతులు ఆ కార్యాలయంలో అధికారులు.ఏసీబీ దాడులు అన్ని చోట్ల జరుగుతున్నాయి సూర్యాపేట జిల్లా రవాణాశాఖలో కార్యాలయంలో కూడా ద్రుష్టిసారించాలి అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. కాగితాలన్నీ సక్రమంగా ఉన్న పని జరగదు గాక జరగదు. అవినీతి ఇక్కడ మూడు పువ్వులు, ఆరు కాయలుగా విలసిల్లుతూ సామాన్యుడిని నరనరాన డబ్బులు గుంజుతూ అవినీతి కి కేరాఫ్‌గా మారింది సూర్యాపేట జిల్లాలో ఉన్న రవాణా శాఖ కార్యాలయం ఈ కార్యాలయంలో ప్రతి పనికి ఒక రేటు ఉంటుంది. ఒక్కో పనికి ఒక అధికారిని కలవాల్సి ఉంటుంది, ఎవరైనా అన్ని సరైన ధ్రువపత్రాలతో నేరుగా కార్యాలయానికి వెళ్తే వాళ్లకు కోర్రిలే తప్పువు. సాక్షాత్తు కౌంటర్‌లోని అధికారే మీ బ్రోకర్ ఎవరు అతని పేరు కోడ్ రూపంలో దరఖాస్తు వెనుకభాగం వైపు రాయమని అడుగుతాడు. ఒకవేళ దరఖాస్తుదారుడు నేరుగా వచ్చామని చెప్తే దరఖాస్తు ఏదో ఒక కారణంతో పక్కకు పోతుంది. కింది స్థాయి ఉద్యోగులను గాడిలో పెట్టాల్సిన అధికారులే



అవినీతికి పాల్పడితే సిబ్బంది సరైన మార్గంలో ఎలా నడుస్తారు..? సూర్యాపేట రవాణా శాఖలో అసలు ఎందుకు ఇంత విచ్చలవిడి...?వివరణ సైతం ఇవ్వడానికి కనిపించని డిటిఓ సురేష్ రెడ్డి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జయప్రకాశ్ రెడ్డి మేము ఎం చేయాలి ప్రజలే ఎజెంట్లని ఫాలో అవుతున్నారు మేము ఏం చేయాలి అంటూ ఎం వి ఐ సమాధానం మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఇన్వెస్టిగేషన్లో భాగంగా తెలింది ఏమిటి అంటే సూర్యాపేట లో ప్రతి పనికి ఒక రేటు ఆ రేటులో అధికారులకి వాటాలు వీరికింత వారికింత అన్నచందంగా నడుస్తుంది అని జిల్లాలో గుసగుసలు అంతే కాదు ఇందులో రాష్ట్ర స్థాయి అధికారులకి సైతం వాటాలు వెళ్తాయి అని విశ్వసనీయ సమాచారం ఇప్పటికైనా జిల్లా అధికారులు ఏసీబీ నిఘా వ్యవస్థ సూర్యాపేట రవాణాశాఖ పై ద్రుష్టి సారించాలి అని పలువురు జిల్లా ప్రజలు కోరుచున్నారు...? (వేచి చూడండి మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఎపిసోడ్ 3 లో సూర్యాపేట రవాణా శాఖలో పరసంటెజిల పరంపర

## అర్ధరాత్రివేళలో రోడ్లపై తిరుగుతున్న 10 మందిపై కేసు నమోదు



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ఖమ్మం నగరంలో విస్తృతంగా పోలీసు తనిఖీలు..: ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ పని లేకుండా అర్ధరాత్రి సమయాల్లో రోడ్లపై వాహనాలతో తిరుగుతున్న 10 మంది యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, బర్త్ డేల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై ప్రత్యేక దృష్టి సారించి సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశాలుఉన్నాయన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, సిటీ పోలీస్ యాక్ట్ ను ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. రాత్రివేళలో నిర్జన ప్రదేశాల్లో, వీధుల్లో సంచరించడం, వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఘర్షణలకు దిగడం, ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

## వైఎఫ్ఎస్ఐ కార్యక్రమం



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సిద్ధిపేటలో వాణిజ్య శాఖ విభాగం మరియు వ్యవస్థాపక అభివృద్ధి విభాగం సంయుక్తంగా విజయవంతమైన వ్యవస్థాపకులపై పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది ఏర్పాటు చేయబడినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి జీవన్ కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థినిలు తయారుచేసిన పోస్టర్లను పరిశీలించారు నవ కల్పన వ్యవస్థాపకుల గురించి విద్యార్థులు తయారు చేసి వారి గురించి వివరించిన తీరు అద్భుతంగా ఉందని పేర్కొన్నారు ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందుతుందని ఇది భవిష్యత్తుకు దోహదకారి అవుతుందని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారుఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్యామ్ ,డాక్టర్ స్రవంతి, డాక్టర్ సువర్ణ దేవి, హరి ప్రసాద్, తిరుపతి, బాల్ లక్ష్మి, ఇందిరా,నాగరాణి, వీణ, సంతోష్, ఉమారాణి విద్యార్థులు పాల్గొన్నారు